STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 353 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 11 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి

# బదలాయించండి

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

- స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో ప్రాజెక్టులపై చర్చ
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ సమావేశమ య్యారు. రాష్ట్రానికి సంబంధించి పలు అభి వృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన అనుమ తులు, రక్షణ శాఖ భూ బదలాయింపులపై సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని విన్నవించారు.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు.

మిగతా 2 లో

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

2



## కూటమి ప్రభుత్వంతో

# మహర్దశ

### సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

- ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం
- హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం
- జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు
- రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- అనంత సభలో సీఎం చంద్రబాబు నాయుడు



**అనంతపురం :** సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ. 15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా

మిగతా 5 లో

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు



3



### 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

.. వివరాలు 3లో




### దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం

.. వివరాలు 3లో



### పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

3

## జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

3



## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

2



### బీజేపీని నాశనం చేసే

# కుట్రలు

- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్

3

## సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

### ఆడని సినిమాకు విజయోత్సవాలా?

- రైతులు, ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు
- అబద్ధాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట
- అనంతపురం సభపై జగన్ విమర్శలు



**అమరావతి:** కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్స వాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్థమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల

మిగతా 5 లో



# 12న ఉపరాష్ట్రపతి పదవీ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

# మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు

### భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క

**ములుగు, సెప్టెంబర్ 10:** మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

# ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

### మోడీ, అమిత్ షాపై ఖర్గే విమర్శలు

**గాంధీనగర్, సెప్టెంబర్ 10:** భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ- లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు- వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

# పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి

### అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం

### గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాలు రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

# రక్షణ శాఖ భూములు బదలాయించండి

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం. లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.



# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం




**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐఅండ్‌పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

### అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్10 :** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియపై ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఓ సమావేశంలో ఇందుకు సంబంధించిన సన్నాహాలను చర్చించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారు(సిఈఓ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రతిపాదనకు వారి ఆమోదం లభించింది. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఇలాంటి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించింది. ఇదే పక్రియను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే లోగానే స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ పై ప్రకటన రావచ్చునని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశం కాన్ఫరెన్స్ - కమ్- వర్క్ షాప్ మాదిరి సాగింది. ఈ సందర్భంగా ఎప్పటిలోగా ఈ పక్రియ చేపట్టే అవకాశం ఉందని సిఈఓల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చాలా మంది అక్టోబర్ నుంచి సర్ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ నెలలో అందుకు అవసరమైన సన్నాహాలు పూర్తి చేస్తామని కూడా కమిషన్‌కు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా స్పెషల్ ఇం-టె-న్సివ్ రివిజన్ కోసంచేయాల్సిన సన్నాహాలపై దృష్టి పెట్టారు. సవరణ సమయంలో ఓటర్లను ధృవీకరించేందుకు అవసరమైన పత్రాల జాబితా సిద్ధం చేయాలని కూడా ఎన్నికల కమిషన్ రాష్ట్రాల సిఈఓలను ఆదేశించింది. స్థానికంగా సులభంగా అందుబాటు-లో ఉండే సర్టిఫికెట్లపై ఆధారపడి ఈ పక్రియ సాగుతుంది. ఇవి ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరిగా ఉండవచ్చు. అర్హత ఉన్న ప్రతి ఓటర్ పేరును ఓటర్ల జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం అని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అలాగే, మరణించిన వారి పేర్లు తొలగించి, నకిలీ ఎంట్రీ-లను తొలగిండంతోపాటు-, పౌరులు కానివారి పేర్లనూ డిలీట్ చేయాలని,శాశ్వతంగా నివాసం మారిన వారి పేర్లనూ తొలగించాల్సి ఉంటు-ందని ఎన్నికల కమిషన్ స్పష్టంచేసింది.



# ఉద్యోగసంఘాలకు తిరిగి ప్రభుత్వ గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సుధీర్ఘకాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగసంఘాలు తిరిగి ప్రభుత్వ గుర్తింపునకు నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఉద్యోగసంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు(జివో నెం.185) జారీచేసింది. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. వెంటనే సాధారణ పరిపాలన శా(జిఎడి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా కు చీఫ్ సెక్రెటరీ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని నిర్దేశిరచారు. బుధవారం మధ్యాహ్నం పర్మనెంట్ మెంబర్స్‌గా తొమ్మిది ఉద్యోగ సంఘాలు, రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలుల మొత్తం 15 ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పర్మనెంట్ మెంబర్స్‌గా తెలంగాణ నాన్ గజి-టె-డ్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో సెంట్రల్ యూనియన్), తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్(టిజిఎస్ఎ), ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టిచర్స్ యూనియన్(పిఆర్‌టియు టిఎస్), స్టేట్ టీ-చర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూ టిఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంఎ÷-లాయిస్ సర్వీస్ అసోసియేషన్(-టె-సా), తెలంగాణ క్లాస్ ఫోర్ ఎంఎ÷-లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునై-టె-డ్ టీ-చర్స్ ఫెడరేషన్(టిఎస్ యూటిఎఫ్), తెలంగాణ రాష్ట్ర టీ-చర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) ఉన్నాయి. రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో తెలంగాణ సెక్రెటేరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజిఎస్ఓఎ), డిప్యూటీ- కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్), స్కూల్ టీ-చర్స్ ఫెడరేషన్(ఎస్టీఎఫ్), గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉన్నాయి. ఉద్యోగసంఘాల గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగసంఘాల జేఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలతో దశాబ్దాలుగా గుర్తింపును పొందిన ఉద్యోగ సంఘాలను 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉద్యోగసంఘాల గుర్తింపును రద్దు చేశారు. ప్రజల ఆధరణతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం తిరిగి ఉద్యోగ సంఘాలకు గుర్తింపును ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు- విక్రమార్క, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# బీజేపీని నాశనం చేసే కుట్రలు

- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.దిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.



# ఐశ్వర్య బాటలో అభిషేక్ బచ్చన్


## ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్ తయారీ

## ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ బుధవారం దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పబ్లిసిటీ, పర్సనాలిటీ హక్కులకు రక్షణ కల్పించాలని న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. కొన్ని వెబ్‌సైట్‌లు తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు వాడుకుంటున్నాయని.. వాటిని ఉపయోగించేందుకు వీలులేకుండా ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. కొందరు వ్యక్తులు ఏఐతో అభిషేక్ ఫొటోలు క్రియేట్ చేసి అశ్లీల కంటెంట్‌కు ఉపయోగించుకుంటున్నట్లు నటుడి తరఫు న్యాయవాది ప్రవీణ్ కోర్టుకు (తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు కోర్టుకు సమర్పించినట్లు- చెప్పారు. ఇక సోషల్ మీడియాలో వైరలవుతోన్న ఏఐ ఫొటోలు, వీడియోలు సెలబ్రిటీలకు తలనొప్పిగా మారాయి. తాజాగా ఇదే విషయంపై అభిషేక్ సతీమణి, నటి ఐశ్వర్యారాయ్ కూడా దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అనుమతి లేకుండా తన ఫొటోలను, పేరును ఉపయోగించేందుకు వీలులేకుండా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఐశ్వర్య పేరు, ఫొటోలు ఉపయోగించకుండా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది.

# సర్వేపల్లి స్ఫూర్తిని కొనసాగించండి

## రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన జైరామ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** దేశ 15వ ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ చైర్మన్‌గానూ ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్‌కు కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి నిష్పక్షపాతంగా వ్యవహరించడం ముఖ్యమని పేర్కొంటూ.. మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్మన్ అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఉదహరించారు. 'ప్రభుత్వ విధానాలను నిష్పాక్షికంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి ప్రతిపక్షాలను అనుమతించకపోతే ఆ ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని పేర్కొన్నారు. 1952 మే16న రాజ్యసభ ప్రారంభం రోజున, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త, రచయిత, దౌత్యవేత్త ఈవిధంగా అన్నారు. 'నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదు. అంటే ఈ సభలోని ప్రతి పార్టీకి చెందినవాడిని. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యున్నత విలువలను, సాంప్రదాయాలను నిలబెట్టడం, ప్రతి పార్టీ పట్ల న్యాయంగా, నిష్పాక్షికంగా వ్యవహరించడం, ఎవరిపట్లా ద్వేషం లేకుండా, అందరిపట్ల సద్భావనతో వ్యవహరించేందుకు యత్నిస్తాను. ప్రభుత్వ విధానాలను ప్రతిపక్ష పార్టీలు న్యాయంగా, స్వేచ్ఛగా మరియు స్పష్టంగా విమర్శించడానికి అనుమతించకపోతే ప్రజాస్వామ్యం నిరంకుశత్వంగా దిగజారిపోయే అవకాశం ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ' డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తాను బోధించిన దానిని అక్షరాలా స్ఫూర్తితో ఆచరించారని ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఎ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ 452 ఓట్లతో తదుపరి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి 300 ఓట్లను సాధించారు.



# ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్లు

- ఎంజీఎం, రిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు
- కార్పొరేట్ ఆస్పత్రులను నిరంతర నిఘా
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవ మార్పిడి సర్జరీలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఈ మేరకు జీవన్‌దాన్ పనితీరు, ప్రభుత్వ దవాఖాన్లలో అవయవ మార్పిడి చికిత్సలను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జూబ్లిహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిమ్స్, గాంధీ, ఉస్మానియాతో పాటు ఆదిలాబాద్ రిమ్స్, వరంగల్ ఎంజీఎంలోనూ అవయవమార్పిడి సర్జరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఆర్గాన్ రిట్రైవల్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సీనియర్ డాక్టర్లతో డెడికేటెడ్ టీమ్స్ ఏర్పాటు చేయాలని, ఒక్కో ఆర్గాన్‌కు ఒక్కో టీమ్ ఉండాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవయవమార్పిడి సర్జరీలను ప్రోత్సహించే విధంగా ఈ బృందాలు పనిచేయాలన్నారు. ఇటీవల కేంద్ర చట్టాన్ని అడాప్ట్ చేసుకున్నందున ఇందుకు అనుగుణంగా కొత్త నిబంధనల రూపకల్పనపై సమావేశంలో చర్చించారు. ఈ చట్టం ప్రకారం సొంత కుటుంబ సభ్యులతో పాటు, గ్రాండ్ పేరెంట్స్ కూడా అవయవాలు డొనేట్ చేసేందుకు, స్వీకరించేందుకు అర్హులేనని ఈ నిబంధనను అమలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి అవయవాలను ఇతరులకు డొనేట్ చేసి ఆదర్శంగా నిలుస్తున్న కుటుంబాలను అందరూ అభినందించాలన్నారు. ఆర్గాన్ డోనర్ల దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో జరుగుతున్న అవయవమార్పిడి సర్జరీలపై నిరంతరం నిఘా పెట్టాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే హాస్పిటళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు.

# నష్టపరిహారం తప్పక చెల్లిస్తాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం



**సోన్, సెప్టెంబర్ 10 :** రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం నిర్మల్‌జిల్లా సోన్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను మంత్రి సందర్శించారు. ల్యాబ్‌లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కలిగించేలా ఏర్పాటు చేసిన పరికరాలు, నమూనాలను మంత్రి, కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలతో పరీక్షిస్తూ, వారు చూపిన పరిజ్ఞానాన్ని అభినందించారు. ఇలాంటి ల్యాబ్‌లు జిల్లాలో విద్యార్థుల శాస్త్రీయ దృష్టి విస్తరించడానికి తోడ్పడతాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఖగోళ శాస్త్రం వైపు ఆకర్షితులవుతారని మంత్రి అన్నారు. అనంతరం గ్రామ శివారులోని వరి, పత్తి పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

## కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వెల్లడి

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

### చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ-ఆర్ తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు.


# హామీ మేరకు పేదలకు ఇండ్లు

## మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టీకరణ



**సిరిసిల్ల, సెప్టెంబర్ 10:** ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. సిరిసిల్లలో సకలజనుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాళేశ్వర కట్టారు..వాళ్ల హయాంలోనే కూలిందన్నారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పచ్చి అబద్దాలు చెబుతోందని విమర్శించారు. ఇరిగేషన్ పై కేటీఆర్ కు కనీస అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచే గోదావరి నీళ్లు హైదరాబాద్ కు తరలిస్తామని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపై కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని వివేక్ డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు మంత్రి వివేక్. యువకుల బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా తెలంగాణ ఇచ్చిందన్నారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు లక్ష ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవ్ లప్ మెంట్ తో యువతతలో నైపుణ్యం కల్పిస్తున్నామని చెప్పారు.పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని.. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేసినా..సీఎం రేవంత్ రెడ్డి స్కీమ్స్ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందన్నారు.సిరిసిల్లలో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేయాలని కోరుతున్నారు... తప్పకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్ లో కాక స్ఫూర్తితోనే కొట్లాడామని తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

## సంపాదకీయం




# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి.. ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలో విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలు చూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా.. లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ది పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి. ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షా ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచఉకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాలతో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక.. బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించుకుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

- రాజ్యాంగాన్ని తిరగా రాయాలంటున్న జెన్ జడ్
- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్






**ఖాట్మండ్, సెప్టెంబర్ 10:** హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్–జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు–మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

### పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు



**ఖాట్మండ్, సెప్టెంబర్ 10:** నేపాల్‌లో జెన్–జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు– ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌పై వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్ద పెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు– చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

### తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చని సూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.

## మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

### భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన

**వాషింగ్టన్, సెప్టెంబర్ 10:** సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు– వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు– తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ–వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. ఈ భేటీ– అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

## నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఛైర్మన్‌గా తెలుగు తేజం ఇంజేటి శ్రీనివాస్



**ఢిల్లీ, సెప్టెంబర్ 10 :** ఒడిశా కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ (ఐఎఫ్ఎస్సీఏ) మాజీ వ్యవస్థాపక ఛైర్మన్ ఇంజేటి శ్రీనివాస్.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఛైర్మన్ గా నియమితులయ్యారు. మంగళవారం నుంచే ఈ నియామకం అమలు లోకి వచ్చింది. రెండేళ్లుగా ఎన్ఎస్ఈకి సారథి లేరు.. తొలి పబ్లిక్ ఇష్యూకి (ఐపీఓ) ఎక్స్ఛేంజీ సిద్ధం అవుతున్న సమయంలో తెలుగు మూలాలున్న శ్రీనివాస్ నియామకం జరిగింది. ఆయన ఇటీవల ఎన్ఎస్ఈలో పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్గా చేరారు. గతంలో ఆయన కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా కూడా పని చేశారు. కార్పొరేట్, ఆర్థిక నియంత్రణలు, పారిశ్రామిక ప్రోత్సాహం, కార్పొరేట్, దివాలా చట్టం, కాంపిటీషన్ చట్టం, చార్టెడ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ వంటి భిన్న రంగాల్లో ఆయనకు నాలుగు దశాబ్దాలకు పైబడిన అనుభవం ఉంది. ఢిల్లీ లోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ నుంచి బీఏ (హానర్స్) పూర్తి చేసిన శ్రీనివాస్ 1983లో ఒడిశా కేడర్ అధికారిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.

## బంగారం ధరలు మరింత పైపైకి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** బంగారం కొనాలనుకునే వారికి వరుసగా షాక్ తగులుతోంది. బంగారం ధర ఆల్–టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 300కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 100కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు– 10 గ్రాములకు రూ. 1, 10, 450కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు– రూ. 1, 01, 100కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లలో స్వల్ప మార్పులు ఉన్నా పెద్దగా తేడాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# కూటమి ప్రభుత్వంతో ఏపీకి మహర్దశ




మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

**గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**అనంత సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అనంతపురం :** ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో



అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

## బీఆర్ నాయుడు రాకతో అన్నీ వివాదాలే

మొదటి పేజీ తరువాయి

స్వీకరించినప్పటి నుంచి అనునిత్యం ఏదో ఒకటి అపచారం జరుగుతున్నాయి. ప్రశ్నించి మాపై వ్యక్తిగత దాడికి దిగుతున్నారు. చంద్ర గ్రహణం రోజున మహాద్వారం మూసి వేసిన తర్వాత ఇత్తడి గ్రిల్ గేటు తాళాలు వేస్తున్నారు. బీఆర్ నాయుడు సైన్యంలో ఒకరు తాళం వేస్తున్నారు. ఇది దేనికి సంకేతం.ఇది చాలా తప్పిదం. బోర్డు సభ్యుడు మహాద్వారం వద్ద పెద్ద గొడవ జరిగింది.మీ సైన్యంలో ముఖ్యుడు శ్రీవారి ఆలయంలో కులశేఖర పడి వద్ద ఆలయ డిప్యూటి ఈవో పని చేస్తున్నాడనే ఫిర్యాదులందాయి. టీడీపీ కార్యకర్తగా టివీ5 ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బీఆర్ నాయుడు ఉన్నారనే ధైర్యంతో ఈ బరితెగింపు బయటపడింది. ఆలయం లోపల మ-రోముఖ్యుడు చేస్తున్న విషయం బయటకు రాలేదు. శ్రీవారి కల్యాణాలు జరపాలని తెలుగు అసోసియేషన్ జర్మనీ వాళ్ళు తరపున రవి కుమార్ వేమూరి కోరారు. సెప్టెంబర్ ఆరు నుంచి 16 చోట్ల శ్రీవారి కల్యాణాలు జరపాలని కోరారు. బీఆర్ నాయుడు తన బలంతో ఒకే చేశారు..ప్రొసీడింగ్స్ ఇచ్చారు. శ్రీవారి కల్యాణాలు మొట్ట మొదటిగా మా హయంలో సూళ్లూరుపేట దళితవాడలో ప్రారంభించాం. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా , ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి. శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవాలు హాంబర్గ్‌లో కళ్యాణోత్సవాలుకు టికెట్ ధర 116 యూరోలు , జంటగా కల్యాణోత్సవం 81 యూరోలు, విశేష కళ్యాణానికి 515 యూరోలు పేరుతో టికెట్లు- పెట్టడం జరిగింది. ఎన్నికల ఫండ్స్ ఇచ్చిన వారికి సంపాదించుకోవడానికి అవకాశం ఇచ్చారా.. ధనవంతులు ఇళ్లలో లక్ష్మి పూజలు మీ అనుగ్రహంతోనే జరుగుతున్నాయి. మీరు చేసిన బ్లాక్ మెయిల్ చేసినవి ఒక్కొక్కటి బయటకు తీస్తున్నాం. మీరు చేస్తున్న అవినీతిపై మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కూటమి ఐక్యతతో రాష్ట్రానికి మేలు

**పోలవరంతో రాయలసీమకు నీరిచ్చే ఛాన్స్**

**అనంతపురం సభలో బీజేపీ అధ్యక్షుడు మాధవ్**

**జిఎస్టీ తగ్గింపులపై పట్టణంలో బీజేపీ ర్యాలీ**

**అనంతపురం :** టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఐక్యత ఇలాగే వర్ధిల్లుతుందని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించడానికి పెట్టిన పథకాలివి.. కేవలం సూపర్ సిక్స్ లే కాదు, చాలా సిక్స్ లు ఇప్పటికే కూటమి ప్రభుత్వం కొట్టిందన్నారు.. పోలవరం, అమరావతికి నిధులను కేంద్రం విడుదల చేసింది.. వేగంగా ఈ ప్రాజెక్టులు నిర్మితం అవుతున్నాయన్నారు.. రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తై కృష్ణా బేసిన్ కు, రాయలసీమకు 215 టీ-ఎంసీల నీరు ఇచ్చేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు.. త్వరలోనే ప్రజా రాజధాని అమరావతి పూర్తి అవుతుంది. స్టీల్ ఎ÷-లాంట్ కూడా మరింత ప్రగతి సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు హయాంలో ఏడాదిలో 9.70 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.. 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు మాధవ్.. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ఎ÷-లాంట్ వస్తోంది, అలాగే సెమీ కండక్టర్ యూనిట్ ను కూడా ఇటీ-వలే కేంద్రం కేటాయించింది.. లక్ష 30 వేల కోట్ల విలువైన 59 జాతీయ రహదారి ప్రాజెక్టులు ఏపీలో నిర్మితం అవుతాయి.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి




వస్తున్నాయి.. రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపే వివిధ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు.. ఇక, జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయదారులకు, మధ్యతరగతి ప్రజలకు, చిరు వ్యాపారులకు లబ్ధి కలగబోతోంది.. వెయ్యికి పైగా వస్తువుల ధరలు తగ్గి గేమ్‌ఛేంజర్‌గా మారబోతోందని వెల్లడించారు.. ఇక, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేస్తే దేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది.. ఆ లక్ష్యం దిశగా రాష్ట్రం కూడా ప్రయాణిస్తోందన్నారు మాధవ్.. సూపర్ సిక్స్- సూపర్ హిట్ ప్రతీ ఇంటికి వెలుగు ఇచ్చే పథకాలు. ఈ పథకాల విజయంతో డబుల్ ఇంజిన్ సర్కార్ సత్తాను చూపిందన్నారు.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ధ్వంసం చేసింది. మాతృభాషను కూడా తీసేసే ప్రయత్నం చేసింది.. కూటమి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తోంది. మాతృభాషను కొనసాగిస్తోందని పేర్కొన్నారు. అంతకుముందు జిఎస్టీ తగ్గింపులపై ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంత్రి సత్యకుమార్‌తో కలసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మోడీ పాలనతో సామాన్యులకు ఊరట దక్కిందన్నారు.

## సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా



మొదటి పేజీ తరువాయి

మీడియాలో వచ్చిన అడ్వైర్-టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు- అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు- పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు.

## టీటీడీ ఈవోగా సింఘాల్ బాధ్యతలు



మొదటి పేజీ తరువాయి

మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. అనిల్ సింఘాల్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. రెండోసారి ఈవోగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. కాలినడక మార్గంలో వస్తున్నప్పుడు భక్తులు కొన్ని సమస్యలు దృష్టికి తెచ్చారని తెలిపారు. వాటిని పరిష్కరించి మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడాలని సిఎం చంద్రబాబు నాయుడు తనకు సూచించారన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఆయన సూచనల మేరకు తన సేవలను విస్తృతం చేస్తానని, సామన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. ఇదిలావుంటే బదిలీ అయిన ఈవో శ్యామలరావుకు ఆలయ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ.. పూర్వ జన్మ సుకృతం ఉంటే తప్ప తితిదే ఈవోగా పనిచేసే భాగ్యం కలగదన్నారు. తనకు ఈవోగా పనిచేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబా బుకు కృతజ్ఞతలు తెలిపారు. 14 నెలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు- చెప్పారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు, అభివృద్ధి చేపట్టినట్లు వివరించారు. బోర్డు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

**విశాఖపట్నం :** పశ్చిమ మధ్య బంగాళఖాతం, ఉత్తరకోస్తా, దక్షిణకోస్తాపైన ఉపరితల ఆవర్తనం కోనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావం వలన రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాజిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడేటు-వంటి ఆవకాశం ఉందని హెచ్చరించారు. దక్షిణ కోస్తాలో గుంటూరు, బాపట్ల, కృష్ణ, పల్నాడులో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- పేర్కొన్నారు. అటు-రాయలసీమలో కూడ అక్కడికక్కడ వర్షాలు పడేటువంటి అవకాశం ఉందని స్పష్టం చేశారు. కోస్తాంధ్ర వ్యాప్తంగా చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడేటు-వంటి ఆవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే మూడురోజుల పాటు- ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు పడనున్నట్లు- హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని పేర్కొన్నారు. దూర ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని చెప్పుకొచ్చారు. అలాగే సముద్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయనున్నాయన్నారు. మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లకుండా ఉండాలని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లు- వెల్లడించారు. కాగా, రాబోయే 24 గంటల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఎల్లో అలర్ట్ పరిధిలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఎల్లో అలెర్ట్ ప్రకటించిన జిల్లాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించింది.

# నేపాల్ సంక్షోభం మధ్య తెలంగాణ ప్రభుత్వం పౌరుల కోసం హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది.

**న్యూఢిల్లీ సెప్టెంబర్,10 ,(సమయం న్యూస్) :** నేపాల్‌లో కొనసాగుతున్న పౌర అశాంతికి ప్రతిస్పందనగా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు సహాయం చేయడం మరియు వారి సంబంధిత కుటుంబ సభ్యులకు మద్దతు ఇవ్వడం ఈ చొరవ లక్ష్యం.తెలంగాణ పౌరులెవరూ గాయపడినట్లు లేదా తప్పిపోయినట్లు నివేదించబడనప్పటికీ, ప్రభుత్వం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. పౌరుల భద్రత మరియు త్వరితగతిన స్వదేశానికి తిరిగి వచ్చేలా చూసుకుంటుంది.సహాయం కోసం, పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చు:

శ్రీమతి. వందన, రెసిడెంట్ కమిషనర్ % లైజన్ హెడ్ ప్రైవేట్ సెక్రటరీ.
91 9871999044.శ్రీ జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్.
91 9643723157.
శ్రీ సిహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
91 9949351270.

ప్రభుత్వం పౌరులందరూ అధికారిక సలహాలను పాటించాలని మరియు ధృవీకరించని సమాచారాన్ని పంచుకోకుండా లేదా వాటిపై చర్య తీసుకోకుండా ఉండాలని కోరుతోంది. ఈ మారుతున్న పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం తన ప్రజల భద్రత, సంక్షేమం మరియు సకాలంలో సహాయం కోసం లోతుగా కట్టుబడి ఉంది.

## నేపాల్ లో ఉన్న భారతీయుల కొరకు భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు), రాష్ట్ర ప్రభుత్వాల హెల్ప్ లైన్ నెంబర్లు.

**న్యూ డిల్లీ సెప్టెంబర్10( సమయం న్యూస్).:** నేపాల్ లో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నేపాల్ లో ఉన్న భారతీయుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు): 977 – 980 860 2881 / o977 – 981 032 6134 ఈ నెంబర్లకు సాధారణ కాల్స్ తో పాటు వాట్సాప్ లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు నేపాల్ లో చిక్కుకుపోయి ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ఢిల్లీలోని ఏపీ భవన్ : o91 9818395787 మరియు APNRTS 24/7 హెల్ప్ లైన్ నంబర్లు: 0863 2340678, వాట్సాప్: o91 8500027678, ఇమెయిల్: helpline@apnrts.com మరియు info@apnrts.com లనైనా సంప్రదించగలరు.

## చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్,సెప్టెంబర్,10-09(సమయం న్యూస్) :** వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.అట్టి కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డి ఆర్ ఓ మంగి లాల్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పరిగి "షీ" టీమ్ పోలీసుల అవగాహనా కార్యక్రమం



**దోమ మండలం,సెప్టెంబర్,10,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ ( IPS) పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ పోలీస్ స్టేషన్ పరిధి లోని బడేం పల్లి జడ్పిహెచ్ఎస్ స్కూల్ లో, పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు సమక్షంలో ఈ అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.
1)మహిళ పై జరుగుతున్న నేరాలు.
2) నిర్భయ చట్టం, POCSO Act గురించి.
3) 100డయాల్, "షీ" టీమ్ నం –181.
4) సీసీ కేమెరాలు.
5)బాల్య వివాహాలు.
6) బాల కార్మిక వ్యవస్థ.
7)కమ్యూనిటీ పోలిసింగ్.
8)మానవ అక్రమ రవాణా.
9)మద్యపాన నిషేధం.
10)బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు.11)గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం.12)Cyber crimes No: 1930 పై
అవగాహన.వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ మరియు అధ్యాపక బృందం,విద్యార్థులు, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 11న ప్రధాన మంత్రి ఉత్తరప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ పర్యటన.

**న్యూ డిల్లీ సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** ఈ పర్యటనలో బాగంగా వారణాసిలో మారిషస్ ప్రధాన మంత్రికి ప్రధాన మంత్రి ఆతిథ్యం ఇవ్వనున్నారుద్వైపాక్షిక సహకారాన్ని పూర్తి స్థాయిలో సమీక్షించనున్న ఇద్దరు నాయకులుభారతదేశం యొక్క మహాసాగర్ దార్శనికత మరియు 'పొరుగువారు మొదట' అనే విధానానికి మారిషస్ కీలకంశ్రేయస్సు మరియు స్థిరత్వం వైపు ఉమ్మడి ప్రయాణంలో వారణాసి శిఖరాగ్ర సమావేశం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.డెహ్రాడూన్‌లో వరద పరిస్థితిపై వైమానిక సర్వే నిర్వహించి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించనున్నారుప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సెప్టెంబర్ 11న ఉత్తరప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్‌లను సందర్శిస్తారు.వారణాసిలో ఉదయం 11:30 గంటలకు ప్రధాన మంత్రి మారిషస్ ప్రధాన మంత్రి శ్రీ ఇ. 2025 సెప్టెంబర్ 9%–%16 వరకు భారతదేశానికి రాష్ట్ర పర్యటనలో ఉన్న డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులం.ఆ తర్వాత, ప్రధానమంత్రి డెహ్రాడూన్‌కు వెళతారు మరియు సాయంత్రం 4:15 గంటలకు, ఉత్తరాఖండ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన వైమానిక సర్వే చేస్తారు. సాయంత్రం 5 గంటలకు, ప్రధానమంత్రి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.చారిత్రక నగరమైన వారణాసిలో ఇద్దరు నాయకుల మధ్య జరిగే సమావేశం భారతదేశం మరియు మారిషస్ మధ్య ప్రత్యేక మరియు ప్రత్యేకమైన సంబంధాన్ని ఏర్పరచిన శాశ్వత నాగరికత సంబంధం, ఆధ్యాత్మిక బంధాలు మరియు లోతైన పాతుకుపోయిన ప్రజల నుండి ప్రజల సంబంధాలను నొక్కి చెబుతుంది.ద్వైపాక్షిక చర్చల సందర్భంగా, ఇద్దరు నాయకులు అభివృద్ధి భాగస్వామ్యం మరియు సామర్థ్య నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి సహకారం యొక్క పూర్తి స్పెక్ట్రమ్‌ను సమీక్షిస్తారు. ఆరోగ్యం, విద్య, సైన్స్ %డ% టెక్నాలజీ, ఇంధనం, మౌలిక సదుపాయాలతో పాటు పునరుత్పాదక శక్తి, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు మరియు నీలి ఆర్థిక వ్యవస్థ వంటి అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లలో సహకారాన్ని విస్తరించే అవకాశాలను కూడా వారు చర్చిస్తారు. మార్చి 2025లో ప్రధాని మోదీ మారిషస్‌లో చేసిన అధికారిక పర్యటన ద్వారా ఏర్పడిన సానుకూల ఊపుపై ఈ పర్యటన నిర్మించబడింది, ఈ సమయంలో ఇద్దరు నాయకులు ద్వైపాక్షిక సంబంధాన్ని 'మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యం'గా పెంచారు.హిందూ మహాసముద్ర ప్రాంతంలో విలువైన భాగస్వామిగా మరియు సన్నిహిత సముద్ర పొరుగువారిగా, మారిషస్ భారతదేశం యొక్క మహాసాగర్ (ప్రాంతం అంతటా భద్రత మరియు వృద్ధి కోసం పరస్పర మరియు సమగ్ర పురోగతి) దార్శనికత మరియు 'పొరుగువారు మొదట' విధానానికి కీలకం. రెండు దేశాల మధ్య లోతైన సహకారం రెండు దేశాల ప్రజల శ్రేయస్సుకు మాత్రమే కాకుండా, ప్రపంచ దక్షిణాది యొక్క సమిష్టి ఆకాంక్షలకు కూడా ప్రాముఖ్యతను కలిగి ఉంది.పరస్పర శ్రేయస్సు, స్థిరమైన అభివృద్ధి మరియు సురక్షితమైన మరియు సమ్మిళిత భవిష్యత్తు వైపు భారతదేశం మరియు మారిషస్ యొక్క భాగస్వామ్య ప్రయాణంలో వారణాసి శిఖరాగ్ర సమావేశం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

# నూతనంగా చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి నిర్మించాలి.

- నిండిపోయిన రైల్వే బ్రిడ్జి లోని నీటిని తొలగించాలి..
- డ్రైనేజీ నీరు అండర్పాస్ రైల్వే బ్రిడ్జి లోకి ప్రవహిస్తుంది...
- ఎమ్మెల్యే,కార్పొరేటర్ అవగాహన లోపాలే కారణం..
- కోట్ల రూపాయలు గోల్మాల్ చేస్తున్న ఘనులు..
- బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ డిమాండ్..



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 10 సమయం న్యూస్ కే. బి. రాజు.** నియోజక వర్గ పరిధిలోని లింగంపల్లి. చందానగర్ వండర్ పాస్ బిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు, అనంతరం శివాజీ నగర్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు,అక్కడినుండి లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని చందానగర్ అండర్పాస్ రైల్వే శశికళ. అనిత. లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఇప్పటికైనా మా మొర ఆలకించండి.

# మాకు న్యాయం చేయండి

- జిల్లా కలెక్టర్ కు రామచంద్రయ్య నగర్ వాసుల వినతి

**ఖమ్మం సెప్టెంబర్ 10 : ( సమయం న్యూస్ ) :** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరం సమీప వివిధ గ్రామాల నుండి 2001లోగల 20 , 21 డివిజన్లలో విస్తరించుకొని ఉన్న రామచంద్రయ్య నగర్ లో నివాసం ఉంటున్న మా మొరను ఇప్పటికైనా ఆలకించండి , మాకు తగిన న్యాయం చేయండి అంటూ రామచంద్రయ్య నగర్ బాధితులు బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు జిల్లా కలెక్టర్ తాసిల్దారులకు గతంలో అనేక దఫాలుగా తమకు ఇక్కడ గుడిసెలు వేసుకుని నివసిస్తున్నందుకు పట్టాలు ఇవ్వమని కోరామని వినతి పత్రంలో పేర్కొన్నారు. మా పక్కనే నివాసముంటున్న ఇతర గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చారని తెలిపారు. పైగా , మాకు పట్టాలు ఇవ్వకపోగా మాజీ మంత్రి ఆదేశాల మేరకు ఆనాటిజిల్లా కలెక్టర్ , ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో లు జూన్ 2021 లో మా గుడిసెల ను. నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఈ సమయంలో మేము బాధితులం లోకాయుక్తను ఆశ్రయించగా ఆ స్థలంలోనే మాకు పట్టాలు ఇవ్వమని ఆదేశాలు జారీచేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ఆదేశాలను అధికారులు పాటించకుండా మమ్మలను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరికి తెలియజేయగా ఆమె సానుకూలంగా స్పందించి తలా 100 గజాల స్థలాన్ని మాకు మంజూరు చేస్తూ పట్టాలు జారీ చేయమని జిల్లా కలెక్టర్ కు ఉత్తరం రాయడం జరిగిందని వివరించారు. ఆ ఉత్తరాన్ని ఈ వినతి పత్రంతో జతపరిచి మీకు సమర్పిస్తున్నామనివినతి పత్రంలో పేర్కొన్నారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన బృందంలో రామచంద్రయ్య నగర్ వాసులు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , నిమ్మల వెంకన్న , ఈగల పాటి కోటయ్య , బండ్లమూడి దీన కుమారి , ఎల్లంపల్లి నాగమణి , గూడూరు నాగమణి , దారా సంజీవరావు , కొండ వెంకన్న , కొరివి వెంకటరత్నం , కొరివి స్రవంత్ , నోరు నాగరాజు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్10 : (సమయం న్యూస్ )**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ గారి పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలి అని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాటస్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, బీసీ సంఘ నాయకులు అజిత్ కుమార్, ముదిగొండ రాంబాబు, సర్వేష్, జంగంపల్లి రాజు, దురిశెట్టి కుమార్, విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి , అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య కళాశాల, హాస్పిటల్ భవన నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల సెప్టెంబర్ 10,( సమయం న్యూస్). :** ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వవైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ



క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# స్వాస్థ్ నారీ-శ్వసక్త్ పరివార్ అభియాన్ విజయవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 10(సమయం న్యూస్)**

మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా, బలంగా నిలుస్తుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 'స్వాస్థ్ నారీ - శ్వశక్త్ పరివార్ అభియాన్' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోస్వాస్థ్ నారీ - శ్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించుటకు గాను విస్తృత ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళల ఆరోగ్య రక్షణలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని పల్లె దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాసుపత్రుల పరిధిలోని ప్రతి మహిళకు ఈ వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. మారిన జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు




కారణంగా మహిళలు అధికంగా బీపీ, షుగర్, హృద్రోగాలు, క్యాన్సర్, పిసిఒడి, రుతుక్రమణ సమస్యలు వంటి వ్యాధులకు గురవుతున్నారని, ఈ హెల్త్ క్యాంపుల ద్వారా రోగనిర్ధారణ జరిగితే వెంటనే తగిన చికిత్స, అవసరమైన మందులు అందించబడతాయని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య మహిళ, ఎన్‌సీడీ సెంటర్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని వివరించారు. ప్రతి ఆయుష్ ఆరోగ్య మందిరంలో ఔషధ మొక్కలను వాటి పేర్లతో ప్రదర్శించి, మహిళలకు ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. యుక్త వయసు గల మహిళలకు అవగాహన కార్యక్రమాల లో భాగంగా, పిసిఒడి, నెలసరి సమస్యలు మరియు మహిళా ఆరోగ్యంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే, అక్టోబర్ 1న జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల లో చికిత్సకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులు సమన్వయంతో నిర్వహించబడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్య సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మహిళకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా సమగ్ర ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా, పోషకాహార ప్రాధాన్యం, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీకాంత్, వైద్యులు మరియు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు తోనే ఉన్నత లక్ష్యాల సాధ్యమౌతుంది.

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ఘనపురం సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలనే తపనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం గణపురం మండలం, గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాలపై అవగాహన, సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మమేకమై ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా, ఉదయం ఏమి తిన్నారు, ఆహారం బావుంటుందా, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఆటలు ఆడుతున్నారా అంటూ ఆరా తీశారు. పాఠశాలలో విద్యార్థుల విద్య, భోజన, పాఠశాల వాతావరణం, బోధన విధానాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రహరి నిర్మాణం, డ్యుయల్ డెస్క్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, క్రీడల్లోనూ చురుకుగా





పాల్గొని ప్రతిభను పెంపొందించుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామాన్లు భద్రపరచు గదులను పరిశీలించారు. వంట సామాన్లు భద్రపరచుకు ఇనుప కేజ్ ఏర్పాటు చేయడం బావుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, ఎస్ ఓ స్వప్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "యాత్రాదానం"- సమాజహితానికి ఆర్టీసీ వినూత్న కార్యక్రమం తాండూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్ కుమార్



**తాండూరు,10.09(సమయం న్యూస్) :** దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి "యాత్రాదానం" అనే మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులు ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం పొందుతారు. సంతోషకరమైన రోజుల్లో ఈ యాత్ర ద్వారా ఇతరులలోనూ ఆనందాన్ని పంచుకోవచ్చు. సమాజహితానికి ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జీవోలు ఈ యాత్రాదానం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం . ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం కార్యక్రమాన్ని ఆర్టీసీ ప్రారంభించింది. యాత్రాదానం కింద బస్సుల బుకింగ్ కోసం వికారాబాద్ జిల్లా తాండూరో డిపో నందు సంప్రదించగలరని డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపినారు.

## పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ

● అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 10:( సమయం న్యూస్ )** పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ సంఘ నాయకులు తుపాకుల ఎల్లగొండ స్వామి, నారాయణ వరపు శ్రీనివాసరావు, కొత్తగాండ్ల శ్రీలక్ష్మి, జక్కుల వెంకట రమణ, తంబారపు బ్రహ్మం, పరిగల కృష్ణవేణి, సటు వెంకటేశ్వర్లు, మాచర్ల యాలాద్రి నగేష్, మసనం శివరామకృష్ణ, ఎం. వెంకటప్పయ్య, బి. బాలకృష్ణ, బి. కృష్ణ, జి. వీరయ్య, జి. శ్రీనివాస్, జి. యల్లేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, శివరామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి. కృష్ణయ్య, మిట్టపల్లి శంకర్, గోనెల శివప్రసాద్, గోనెల రవిశంకర్, దాసరి నాగేశ్వరరావు, కె. గోవిందరావు, కె. కొండల రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనాలు అంగన్వాడి భవన నిర్మాణ పనులువేగవంతగా పూర్తిచేయండి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయ శంకర్ భూపాల పల్లి సెప్టెంబర్ 10(సమయం న్యూస్).:** జిల్లాలో అంగన్‌వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ పనులు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశిం చారు. బుధవారం ఐడిఓసి కార్యాల యంలో రెవెన్యూ,పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, మహిళా సంక్షేమ, డిపిఓ, డిఆర్డీఓ, టీడబ్ల్యూ ఐడిసిలతో అంగన్ వాడి, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవనాల నిర్మాణం లోపాలు లేకుండా నాణ్య తతోపాటు వేగం కూడా పెంచాలని సూచించారు. పనుల పురోగతి వివరాలను సంబం ధిత ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో వేగం పెంచాలని, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పను లు పూర్తయ్యేలా కృషి చేయాలని స్పష్టంచేశారు. ఒక్కొక్క పని టైమ్ బాండ్ తో పూర్తి చేస్తారో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పంబాపూర్ ప్రాథమిక మపాఠశాల అవరణలో అంగన్ వాడి భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్ వాడి, వైద్య, పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, టిజి డబ్ల్యూఐడిసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి ఉత్సవాలు



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 10 :** గజ్వేల్ నియోజకవర్గాని కి చెందిన మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, బాంఛన్ కాలముక్తా అనే రోజులు పోవాలని నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నిప్పుకనిక, ధీరవనిత నేటి సమాజానికి స్ఫూర్తి అయిన మన తల్లి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్-10:-**ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలను పెద్దపల్లి జిల్లా పరిధిలో ఘనంగా చేసేందుకు పక్కా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో గోదావరి నది పుణ్య స్నానాలు ఎక్కడ జరుగుతాయి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్నాన ఘాట్ ల సంఖ్య, నూతనంగా స్నాన ఘాట్ నిర్మాణ ప్రతిపాదనల తయారీ అంశాల పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.గతంలో పెద్దపెల్లి జిల్లాలో సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మ జాతర గోదావరిఖని, మంథని గౌతమేశ్వర ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర గోలివాడ ,ప్రాంతాలలో స్నానాల ఘాట్లతో పుష్కర స్నానాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు.గోలివాడ స్నానాల ఘాట్ దెబ్బతిన్నందున నూతన ఘాట్ నిర్మాణం, గౌతమేశ్వర ఆలయం వద్ద ప్రస్తుతం ఉన్న స్నానాల ఘాట్ కు అదనంగా మరో ఘాట్ సురబండేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో వచ్చిన భక్తుల సంఖ్య, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఎంత మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారో అంచనా వేస్తూ దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి స్వ శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సన్నాహక సమావేశం.

**పెద్ద పల్లి సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** బుధవాసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో స్వ స్త్ నారి స్వ శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పై సన్నాహక సమావేశం ను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వ స్త్ నారి స్వ శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా . వాణిశ్రీ గారు అన్నారు. ఈ ఆరోగ్య శిబిరాలలో మహిళలు మరియు యుక్త వయస్సు అమ్మాయిలకు మాత్రమే పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.ఈ ఆరోగ్య శిబిరాలలో వైద్య కళాశాలల్లో మరియు జిల్లా ప్రధాన ఆసుపత్రి, సి. హెచ్.సి. లలో పనిచేసే గైన కాలజీ, నేత్ర , ఈ. ఎన్. టి., డెర్మటాలజి, సైక్రియాటిక్, డెంటల్ తదితర వైద్యులు మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారు మరియు ప్రైవేట్ ఆసుపత్రుల స్పెషలిస్ట్ డాక్టర్లు కూడా ఐ ఎం ఏ సహకారం తో పాల్గొంటారు అని అన్నారు. ఈ శిబిరాలలో అధిక రక్తపోటు, మధుమేహం, ఓరల్ కాన్సర్ , బ్రెస్ట్ కాన్సర్ , సెర్వికల్ కాన్సర్ నిర్వహిస్తారు.క్షయ బారిన పడే అవకాశమున్న మహిళలకు క్షయ పరీక్షలు కూడా నిర్వహిస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమం ను జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలు అనగా పంచాయత్ రాజ్ , మున్సిపాలిటీ , జిల్లా మహిళా సంక్షేమ శాఖా , స్వయం సహాయక బృందాలు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తదితర శాఖల సహకారం తో నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా ప్రోగ్రాం అధికారులు డా . ఆర్ . రాజమౌళి , డా. బి శ్రీరాములు , డా . కె . వి . సుధాకర్ రెడ్డి , డి. పి. ఓ (ఎన్.ఎచ్ . ఎం ) ఉమా రాణి , డిప్యూటీ డెమో ఎస్ . వెంకటేశ్వర్లు మరియు ఎన్. సి . డి. కో ఆర్డినేటర్ టి . రాజేశం పాల్గొన్నారు

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
- శేరిలింగంపల్లి జోన్ లో పారిశుద్ధ్య కార్యక్రమాల
- తనిఖీలో జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



**హైదరాబాద్, సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి...సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.బుధవారం శేరిలింగంపల్లి జోన్ పరిధి యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ, బోరబండ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్తనిఖీ చేశారు.

క్షేత్రస్థాయిలో చెత్త తొలగింపు, స్వీపింగ్, వ్యర్థాల నిర్వహణపై సానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావులతో సమీక్షించారు.స్థానికులతో కమిషనర్ మాట్లాడారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కమిషనర్ ప్రశ్నించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు జిహెచ్ఎంసీ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు.క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావంతంగా సాగేలా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జోనల్, సర్కిల్ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారుసకాలంలో చెత్త సేకరణకు వెంటనే చేపడుతూ పరిశుభ్రత నెలకొనేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ సూచించారు.

# నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారీ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని స్థానిక ఎమ్మెల్యే
- చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఓదెల, సెప్టెంబర్-10(సమయం న్యూస్) :** నెలన్నర రోజులలో ఓదెల ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి, సీతారామ స్వామి ఆలయాలను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆలయానికి సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. ఆలయంలో దర్శనం, వివిధ పూజలకు సంబంధించిన టికెట్ ఆన్ లైన్ చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రాబోయే రోజులలో భక్తులకు అన్ని రకాలుగా సౌలభ్యంగా ఉండే విధంగా ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆలయానికి 500 మీటర్ల పరిధి వరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ గారిని కోరారు. దేవాలయానికి సంబంధించి రోడ్డు, అతిథి గృహం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు నెలన్నర రోజులలో మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఓదెల ఆలయానికి 4 లైన్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని అన్నారు. గతంలో తన హయాంలో దేవాలయానికి విద్యుత్ సరఫరా మొదలగు అభివృద్ధి పనులు చేశామని ఆయన గుర్తు చేశారు.

**భూ సమస్యల పరిష్కారానికి చర్యలు..**అనంతరం జిల్లా కలెక్టర్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని, అదే ఆవరణలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలో భూ భారతి చట్టం కింద నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సకాలంలో విధులకు హాజరు కావాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుప్రియ, ఆలయ ఈఓ సదయ్య, ధర్మకర్తల మండలి చైర్మన్ చీకట్ల మొండయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తహసీల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో తిరుపతి, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్ఎస్ లో నవంబర్ 10నుండి 23వరకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ కి అన్ని ఏర్పాట్లు చేయండి.


- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమ కొండ సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహణపై హనుమకొండ కలెక్టరేట్ లో ఆర్మీ, పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశంహనుమకొండ: ఆర్మీలో చేరేందుకు గత కొన్ని నెలల క్రితం ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబర్ 10నుండి 23వ తేదీ వరకూ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ గురించి ఆర్మీ అధికారులు జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో సమావేశమై ర్యాలీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కల్నల్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ నియామకాల కోసం గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. ఈసారి హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్ని వీర్ ల నియామకాల ఇప్పటికే దరఖాస్తు ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9వేల మంది వరకు అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్ట్ తో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు, మెడికల్ టెస్ట్, విద్యార్హతల ధ్రువ పత్రాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటునందించాలని అన్నారు. స్టేడియంలో ట్రాక్ తో పాటు బ్యారికేడింగ్, టెంట్లు, షామియానాలు, విద్యుద్దీపాలు , సీసీ కెమెరాలు, జనరేటర్, మొబైల్ టాయిలెట్స్, తాగునీరు, తదితర సదు-పాయాలు కల్పించాలన్నారు. పోలీస్ బందోబస్తు, మెడికల్ టీం, అగ్నిమాపక, 108 వాహనాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని ఆర్మీ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా ఈ ఏడాదిలో హనుమకొండ జిల్లాలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహి ంచే అవకాశం దక్కడంతో విజయవంతంగా నిర్వహి ంచేందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్మీ మేజర్ ప్రకాష్ రాయ్, ఆర్మీ అధికారులు గురు దయాల్ సింగ్, సుభాష్, వి.వి. నా యుడు, వినోద్ కుమార్ శర్మ, మనీష్ కుమార్, ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిఆర్డివో మేన శ్రీను, డీఎంహెచ్వో డా క్టర్ అప్పయ్య, సిపిఓ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

- సత్యసాయి సేవాసమితికి రూ.5 లక్షల సహాయం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 10,(సమయం న్యూస్):** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గతంలో హామీ ఇచ్చినట్లుగా పటాన్ చెరు శ్రీ సత్యసాయి సేవాసమితికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. నవంబర్‌లో జరగనున్న సత్యసాయి గురుపూర్ణిమ ముగింపు ఉత్సవాలకు నియోజకవర్గం నుంచి 3,000 మంది భక్తులు తరలివెళ్లనున్న సందర్భంలో ఈ సహాయం అందజేశారు.బుధవారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో సత్యసాయి మందిరంలో గురుపూర్ణిమ సందర్భంగా నిర్వహించిన వంద రోజుల ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభివృద్ధికి సత్యసాయి బాబా చేసిన సేవలు విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు. పటాన్ చెరులో సత్యసాయి మందిర నిర్మాణానికి తాను గతంలోనూ సహకరించానని గుర్తుచేశారు.అలాగే సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో శుద్ధి చేసిన నీటిని అందించేందుకు ప్రత్యేక నీటి ట్యాంకులు నిర్మించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో సత్యసాయి మందిరాల నిర్మాణానికి భూమి కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సేవాసమితి బాధ్యులు రామి రెడ్డి, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**- పటాన్ చెరులో ఘనంగా**

**చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, సెప్టెంబర్ 10,(సమయం న్యూస్) :** గడిలపై గళ మెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సమచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల అనంతరం ఎటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, శంకర్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్‌లో రిజర్వాయర్ల ప్రారంభం

- హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్ రావు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 10,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో బుధవారం ఘనంగా జలవనరుల అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి 33 కోట్లు 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్), నాలుగు మిలియన్ లీటర్ల (గ్రౌండ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్)లను ప్రజలకు అంకితం చేశారు. అదనంగా పంపు హౌస్, పైపులైన్ వ్యవస్థను కూడా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్లాపూర్ పరిధిలో గృహాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో తాగునీటి అవసరం అధికమవుతోందని, ఈ కొత్త రిజర్వాయర్లు ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాయని తెలిపారు. ప్రాంత ప్రజలకు నిరంతరాయంగా, సమయానుసారం తాగునీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జలమండలి అధికారులు, సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉస్మాన్ నగర్ ప్రజలు ఈ ప్రాజెక్టు వల్ల ఎంతో ఉపశమనం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానికంగా పండుగ వాతావరణంలో జరి గింది. ప్రజలు ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

# బాన్సువాడలో ముదిరాజ్ రౌండ్ టేబుల్ సమావేశం

**బీసీ-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని డిమాండ్**



బాన్సువాడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వర్గ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ వర్గం ఇప్పటికీ రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉందని, ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తెలిపారు బీసీ డిక్లరేషన్‌లో ముదిరాజుల వర్గాన్ని బీసీ–డి నుండి బీసీ–ఏ లోకి మార్చుతామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఈ మేరకు జి.ఓ. నెం.15 జారీ అయినప్పటికీ, అది కేవలం పేపర్లోనే మిగిలిపోయిందని, వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. “ముదిరాజ్ వర్గం శతాబ్దాలుగా దుర్భర జీవితం గడుపుతోంది. రిక్షా కార్మికులు, కూలీలు, ఆటోడ్రైవర్లు, చిన్న వృత్తులపై ఆధారపడుతూ ఆత్మగౌరవంతో జీవిస్తున్న ఈ వర్గానికి ఇప్పటికీ సముచిత గుర్తింపు లభించలేదు.” అని నాయకులు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు భట్టు విఠల్ మాట్లాడుతూ – “తెలంగాణ అనే పదం కూడా తెనుగోళ్ల (ముదిరాజ్) కులం పేరు ఆధారంగానే వచ్చిందని చరిత్ర చెబుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముదిరాజుల వర్గానికి జనాభా ప్రాతిపదికన రాజకీయ సీట్లు కేటాయించడం తప్పనిసరి. ఇక వాగ్దానాలు కాదు – అమలు కావాలి.” అని అన్నారు.

అదే సమయంలో, “ముదిరాజ్ వర్గం నుండి పండగ సాయన్న, కిషన్ ముదిరాజ్ వంటి మహానుభావులు వెలిసారు. వారు సమాజానికి చేసిన సేవలు మరువలేనివి. అలాంటి వర్గానికి హక్కులు ఇవ్వకపోవడం అన్యాయం.” అని నాయకులు గుర్తు చేశారు. ఈ నెల 15న జిల్లా కేంద్రానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ముదిరాజుల వర్గానికి ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, అమలు చేయాలని కోరాలని నిర్ణయం తీసుకున్నారు. “ప్రశ్నించే సమయం ఆసన్నమైంది. ఐక్యంగా పోరాడితేనే ఫలితం వస్తుంది. ముదిరాజుల ఐక్యతే మన బలం.” అని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.



ఎమ్మెల్యే పోచారం కు వినతిపత్రం. బాన్సువాడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ఆధ్వర్యంలో బాన్సువాడ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డికి ముదిరాజులను బిసి–డి నుండి బీసీ లోకి మార్చే విధంగా సీఎంతో చర్చించాలని వినతిపత్రం సమర్పించారు.. ఈ సమావేశంలో గురు వినయ్ కుమార్, రఘురామయ్య,మండల ముదిరాజ్ అధ్యక్షులు లింగమేశ్వర్. పాత బాన్సువాడ అధ్యక్షులు కనుకుట్ల రాజు, డాకయ్య, బీమ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా గ్రామ పరిపాలన: జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ :10 ( సమయం న్యూస్ ):** పైరవీలకు, ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా మెరిట్ పద్ధతిలో గ్రామ పరిపాలనా అధికారులకు కౌన్సిలింగ్ చేపట్టి, పోస్టింగ్ ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన కౌన్సెలింగ్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థ పటిష్టానికి ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని అన్నారు. జిల్లాలోని 299 క్లస్టర్లలో గ్రామ పరిపాలనా అధికారుల నియామకానికి కౌన్సిలింగ్ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో పరీక్ష ద్వారా 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు పోస్టింగులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి లో, గ్రామాల సందర్శన సందర్భంగా ఎక్కువగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వస్తున్నాయని, వీటిని పరిష్కరించే బాధ్యత మనపై ఉందన్నారు. భూ భారతి చట్టం పటిష్ట అమలుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, జిల్లా యంత్రాంగం నుండి సహకారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సర్వీస్ రూల్స్ నోటిఫై చేస్తుందని, ప్రమోషన్లు, అన్ని ఫలాలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, మంచిగా పనిచేస్తున్న వారిని ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంటేరును పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు






**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 10 :** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని జగదేపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ బిజెపి నాయకులు ఏర్పుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసేవే నా జీవన లక్ష్యం

**- చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



**పటాన్ చెరు , గుమ్మడిదల, సెప్టెంబర్ 10,(సమయం న్యూస్) :** ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిన్నారం మండలంలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు ఘనంగా పూజలు జరిపి గోవర్ధన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించగా, ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై పనిచేయడం ద్వారానే నిజమైన నాయకత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, ఎల్లప్పుడూ వారికి అండగా నిలిచి సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిన్నారం గ్రామంలో దివంగత నేతల విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు దివంగత నేతల విగ్రహాల ఏర్పాటు కోసం జిన్నారం గ్రామ ప్రజలు సమిష్టిగా భూమిపూజ నిర్వహించారు. జిన్నారం గ్రామాన్ని మండలంగా ఏర్పాటుచేయడంలో విశేష కృషి చేసిన నర్సాపూర్ మండలం మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు చిలుముల విఠల్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీపీ కీర్తిశేషులు పడకంటి వెంకటేశం గుప్తా ల విగ్రహాలను ప్రతిష్టించేందుకు గ్రామస్థులు ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పడకంటి వెంకటేశం గుప్తా గారి కుమారులు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. జిన్నారం మాజీ సర్పంచ్ జి. జనార్దన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భోజరెడ్డి, మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, ఎల్. అంజిరెడ్డి, ఎల్. సింహం రెడ్డి, నీలం నర్సిములు, వి. రాజిరెడ్డి, మున్ని నర్సిములు, మేదరి శంకరయ్య, బి. యది రెడ్డి, కంది పెంటయ్య, నీలం పెద్ద సత్యనారాయణ, ఇ. అశోక్, గోకర్ వెంకటేశం గౌడ్, జి. కోటేష్ గౌడ్, నాగులూరి పెంటయ్య, పుట్టి బిక్షపతి, దోమడుగు ఈశ్వరయ్య, జంగోని దుర్గయ్య, పల్నాటి భాస్కర్, మేదరి కృష్ణ, మేదరి రాంచందర్, మేదరి చిన్న నర్సిములు, నీలం వెంకటేశ్, నీలం రాము, బండి మహేందర్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, మంద రమేష్, గోకర్ శ్రీనివాస్ గౌడ్, బండి ప్రదీప్ గౌడ్, కొర బోయిన నరేష్, తోట రాము, బుక్క శ్రీకాంత్, ఏర్పుల వినేష్, నాగారం యాదగిరి, వడ్ల అశోక్, ఎర్రవాలి ప్రవీణ్, వై. నరేందర్, ఎందని నగేష్, వడ్ల నరేష్, తోరి అశోక్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**- విద్యుత్ ఏడీఈ దుర్గాప్రసాద్**



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 10,(సమయం న్యూస్) :** జిన్నారం,గుమ్మడిదల మండలాల పరిధిలోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33 కేవీ సబ్ స్టేషన్‌లో బ్రేకర్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడిఈ దుర్గాప్రసాద్ తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11 కేవీ సబ్ స్టేషన్‌తో పాటు 33/11 కేవీ ప్రకృతి నివాస్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ నిలిపివేయబడనుంది. అలాగే ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు బొంతపల్లి, దోమడుగు, జి న్నారం, ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఆధారపడిన అన్నారం, దోమడుగు, వీరభద్రనగర్ ప్రా ంతాలు మరియు పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని అధికారులు తెలిపారు. విద్యుత్ అంతరాయం కారణంగా వినియోగదారులు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని ఏ డి ఈ విజ్ఞప్తి చేశారు. బొంతపల్లి, జిన్నారం ఏఈలు రవీందర్, వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని కాడా ప్రత్యేక అధికారికి వినతి పత్రం



**కొడంగల్, సెప్టెంబర్,10,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేయాలని గాంధీనగర్ వాసులు కోరారు. బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణలో కాలనీలోని 75 మంది ఇళ్లు కోల్పోవడం జరుగుతుందన్నారు.బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూర్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, యు.రమేశ్ బాబు, మాజీ సర్పంచ్ జి. రమేశ్ బాబు, జగన్మోహన్, మొగులప్ప, శ్రీనివాస్, నియాజ్, జావీద్, శ్రీనివాస్, బాధితులు ఎల్లమ్మ, లక్ష్మణ్. పకీరప్ప, మాల వెంకటమ్మ,రాంపూరం సాయిలు,బాధితులు,తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా పారిశుద్ధ్యం.



**రాయపోల్,సెప్టెంబర్10:** రాయపోల్ మండలం కొత్తపల్లి ఎస్సీ కాలనీలోని 1వ వార్డులో పారిశుధ్యం అధ్వానంగా మారింది. మురుగు కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో దోమలు,ఈగలు వ్యాప్తి చెంది కాలనీవాసులకు జ్వరాలు ప్రభలే అవకాశం ఉంది.అసలే వర్షాకాలం సీజన్ కావడంతో మలేరియా,డెంగ్యూ వంటి వ్యాదులు వచ్చే అవకాశం ఉంది. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి పారిశుధ్యం చర్యలు చేపట్టాలని కాలని వాసులు కోరుతున్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

- పదివేల రూపాయల జరిమానా

- స్పెషల్ ఫోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి కే.జయంతి

**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 10(సమయం) :**మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు కడంబాల గ్నానేశ్వర్ ఏ దుర్గాప్రసాద్(20) కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి కె.జయంతి తీర్పు వెలువరించారు.2019 మే 3న బొల్లారం లక్ష్మీనగర్ కాలనీలో ఆరేళ్ల బాలికపై అత్యాచార యత్నం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు ఆధారంగా అప్పటి SHO లక్ష్మా రెడ్డి కేసు నమోదు చేసి, ఇన్వెస్టిగేషన్ అధికారి ఆర్. రాజేశ్వర్ రావు (డీఎస్పీ పటాన్‌చెరు–రిటైర్డ్) సమగ్ర దర్యాప్తు జరిపి నిందితున్ని కోర్టుకు ప్రవేశపెట్టారు. సాక్ష్యాలు పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్షను విధించింది.నిందితుడు బి.టెక్ విద్యార్థి, వయస్సు 20 సంవత్సరాలు, స్వస్థలం శ్రీకాకుళం జిల్లా. కేసు పూర్వపరాల్లో కృషి చేసిన స్పెషల్ పి.పి. బి. సుర్రెడ్డి, పోలీసులు, లైజనింగ్ అధికారులు తదితరులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.

## ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడం. కలెక్టర్

- తరగతి గదుల్లో బోధన నాణ్యతను మెరుగుపరచడం.
- జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లాస్థాయి
- FLN -TLM మేలాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ సెప్టెంబర్ 10( సమయం న్యూస్).:** ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, తరగతి గదుల్లో బోధనా నాణ్యతను మెరుగుపరచడం కొరకు బోధన అభ్యసన మేళను నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లాస్థాయిఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి టీచర్ లెర్నింగ్ మెటీరియల్ బోధన అభ్యసన మేళను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఈ రకమైన బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించుకొని బోధించినట్లయితే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుంది చదవడం, రాయడం, సంఖ్యా భావన, చతుర్విద ప్రక్రియలు మరియు పరిసరాల విజ్ఞానం వంటి అమూర్త భావనలను సులువుగా నేర్చుకోవడం ద్వారా అవగాహన పొందడం జరుగుతుందన్నారు ఫలితంగా విద్యార్థుల యొక్క హాజరు శాతం మెరుగై చదువులో ముందంజలో ఉంటారన్నారు జిల్లావ్యాప్తంగా 21 మండలాల నుండి ఒకటి నుండి ఐదు తరగతులు బోధించే ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొన్నారు వీరంతా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు ఇందులో నుండి ఒక సబ్జెక్టు నుండి ఇద్దరిని మొత్తం ఎనిమిది మంది ఉపాధ్యాయులను అక్టోబర్ మొదటి వారంలో నిర్వహించే రాష్ట్రస్థాయి మేళా యందు పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. పాల్గొన్న ప్రదర్శనల సంఖ్య 1. ఇంగ్లీష్ (58) 2.తెలుగు(55) 3. పరిసరాల విజ్ఞానం (38) 4. గణితం (57) ప్రదర్శనలు నిర్వహించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఎఎస్‌ఓ నవీన్ మండల విద్యాధికారులు శంకర్, ప్రతాపరెడ్డి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బాన్సువాడలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

-ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైంది

-పోచారం శ్రీనివాస రెడ్డి





**బాన్సువాడ, సెప్టెంబర్ 10 (సమయం న్యూస్):** బాన్సువాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బాన్సువాడ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 17 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించిన పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని అన్నారు. తన ప్రజా సేవాలోచనలకు బీజం వేసింది తన ఉపాధ్యాయులేనని గుర్తుచేశారు.సమాజం మార్పు చెందాలంటే ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నేడు విద్య లేకుంటే విలువ ఉండదని, ఆ విలువను అందిస్తున్నది ఉపాధ్యాయులేనని అభిప్రాయపడ్డారు. పాఠశాలను దేవాలయంగా, అందులో పనిచేసే ఉపాధ్యాయులను దేవుళ్లుగా పోల్చారు. వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అయితే, వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యతగా పేర్కొన్నారు .బాన్సువాడ నియోజకవర్గాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. విద్యార్థులు అందు బాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# "సేవలో మానవీయత - రాజకీయాల్లో ధైర్యం..తనదైన శైలిలో..పోచారం భాస్కర్ రెడ్డి



**కామారెడ్డి, సెప్టెంబర్ 10(సమయం న్యూస్)...**నాయకత్వం అంటే కేవలం గెలుపులు కాదు ఓటముల్ని, వెన్నుపోట్లను, కుట్రల్ని తట్టుకొని నిలబడగల గుండె నిబ్బరం. నిర్వచనంలో నిలిచే పేరు పోచారం భాస్కర్ రెడ్డి.

సేవలో తనదైన ముద్ర..కరోనా మహమ్మారి సమయంలో ఆసుపత్రుల్లో రోగులకు ఆక్సిజన్ అందించడం, బ్లాక్ ఫంగస్ బాధితులకు సాయం చేయడం, వైద్య ఖర్చులు భరించలేని పేదలకు ఆర్థిక సహాయం చేయడం – ఇవన్నీ పోచారం భాస్కర్ రెడ్డి మానవీయతను చూపించాయి.ఆకలితో విలవిలలాడిన కుటుంబాలకు ఉచిత కిరాణా సరుకులు అందించడం, గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు విని నేరుగా సహాయం చేయడం – ఇవన్నీ ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి.పేద పిల్లలకు ఉచిత విద్య, యువ క్రీడాకారులకు ఆర్థిక సహాయం, క్రీడా పోటీలు నిర్వహించడం –ఇవన్నీ ఆయన సామాజిక ఆలోచనను ప్రతిబింబించాయి.

రాజకీయాల్లో ధైర్యం...సేవలతో ఎదుగుతున్న నాయకుడిపై బురదజల్లడం రాజకీయాల్లో కొత్తేమీ కాదు. పోచారం భాస్కర్ రెడ్డి ఎదుగుతున్న క్రమంలో ప్రత్యర్థులు ఆరోపణలు చేశారు. స్వపక్షంలోనే కుట్రలు జరిగాయి. అత్యంత నమ్మినవారే వెన్నుపోటు పొడిచారు.డిసిసిబి చైర్మన్ పదవి కోల్పోవడంలో కూడా అంతర్గత కుట్రలే ప్రధాన కారణం. కానీ ఇలాంటి సందర్భాల్లో చాలా మంది వెనక్కి తగ్గుతారు. పోచారం భాస్కర్ రెడ్డి మాత్రం తండ్రి చూపిన బాటలో ధైర్యంగా ముందుకు సాగాడు.

తనదైన శైలి...అవసరం వచ్చినప్పుడు రాజకీయంగా పదునైన పదజాలంతో ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో పోచారం భాస్కర్ రెడ్డి తనదైన శైలి చూపించాడు. మాటల్లో స్పష్టత, వైఖరిలో ధైర్యం – ఇవి ఆయన బలం.సేవలో ఎంత మృదువుగా ఉంటాడో, రాజకీయ వేదికపై అంతే కఠినంగా నిలబడతాడు. ఇది ఆయన ప్రత్యేకత.



కార్యకర్తలకు అండ...రాజకీయాల్లో ఒక నాయకుడిని నిలబెట్టేది పదవి కాదు కార్యకర్తల విశ్వాసం. కార్యకర్తలకు అండగా నిలబడి, చిన్న సమస్యలకైనా పక్కన ఉండటం – పోచారం భాస్కర్ రెడ్డి ప్రత్యేకత.

స్వంత అనుభవాలతో పెరిగిన ఆయన, కార్యకర్తల గుండెల్లో తనదైన స్థానం సంపాదించాడు.

వెన్నుపోటు – గుండె నిబ్బరం...ఎదిగిన నాయకుడిపై కుట్రలు సహజం. కానీ అత్యంత నమ్మినవారు వెన్నుపొడిచిన సందర్భాలు చాలా అరుదు. అలాంటి చేదు అనుభవం ఎదురైనా, పోచారం భాస్కర్ రెడ్డి వెనక్కి తగ్గలేదు. గుండె నిబ్బరంతో, ధైర్యంతో ముందుకు సాగుతున్నాడు.అందుకే ఆయనను అనుసరించే వారు ఆయనలో ఒక యోధుడి ధైర్యంను, ఒక సేవకుడి మానవీయతను చూస్తారు.

తండ్రికి తగ్గ తనయుడు...తండ్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలు చరిత్రలో నిలిచాయి. అదే బాటలో, మరింత ధైర్యంతో, కొత్త తరం తరఫున ముందుకు వస్తున్న పేరు పోచారం భాస్కర్ రెడ్డి.సేవలో తండ్రికి తగ్గ తనయుడు. రాజకీయాల్లో తనదైన శైలి. వెన్నుపోట్లను తట్టుకునే గుండె నిబ్బరం. ఇదే భాస్కర్ రెడ్డి ప్రత్యేకత.

# పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు అండగా ఉంటా

- సాయిబాబా సెల్యూలోస్ పరిశ్రమలు గాయపడ్డ కార్మికునికి అండ
- యాజమాన్యంతో మాట్లాడి 25 లక్షల పరిహారం అందజేత
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. గతంలో అగర్వాల్ రబ్బర్ ఫ్యాక్టరీలో మరణించిన కార్మికుడి కుటుంబానికి 60 లక్షల పరిహారం ఇప్పించగా, తాజాగా సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి అండగా నిలిచారు.గత శనివారం పరిశ్రమలో పనిచేస్తున్న అమర్ సింగ్ (59) అనే కార్మికుడు యంత్రంలో చిక్కుకొని కుడి చేయిని కోల్పోయాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెంటనే రంగంలోకి దిగి, గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని ధ్రువ ఆసుపత్రి యాజమాన్యానికి ఆదేశించారు. అనంతరం పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందేలా చేశా రు. బుధవారం సాయంత్రం పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులతో కలిసి పరిహారాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే సహకారంతో ఆర్థిక సాయం అందుకున్న అమర్ సింగ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, "కార్మికుల పక్షాన నిలిచి మాకు అండగా నిలిచిన జిఎంఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటాం" అని అన్నారు.సీనియర్ నాయకులు రాజన్ సింగ్, ఆకుల శ్రీశైలం, పరిశ్రమ ప్రతినిధులు, బొందిలి సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ బోణీ

ఆసియా కప్ లో ఆఫ్ఘనిస్థాన్ శుభారంభం చేసింది. మంగళవారం టోర్నీ ఓపెనర్ గా హాంకాంగ్ తో జరిగిన మ్యాచ్ లో 94 పరుగులతో విజయం సాధించింది. అబుదాభిలోని షేక్ జయేద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 188 పరుగులు చేసింది. ఓపెనర్ సాదిఖుల్లా అటల్ స్టన్నింగ్ అజేయ ఫిఫ్టీ (52 బంతుల్లో 73 నాటౌట్, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఆయుష్ శుక్లా, కించిత్ షాకు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం భారీ ఛేజింగ్ లో బరిలోకి దిగిన హాంకాంగ్.. ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 94 పరుగులు మాత్రమే చేసి, 94 పరుగులతో పరాజయం పాలైంది. బాబర్ హయాత్ (39) టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫజల్ హక్ ఫరూఖీ, గుల్బదిన్ నయిబ్ రెండేసి వికెట్లతో హాంకాంగ్ పతనాన్ని శాసించారు. దీంతో గ్రూప్-బిలో తొలి విజయాన్ని ఆఫ్గాన్ దక్కించుకున్నట్లయ్యింది. టోర్నీలో తర్వాతి మ్యాచ్ బుధవారం ఆతిథ్య యూఏఈ, ఇండియా మధ్య జరుగుతుంది.టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే విధ్వంసక రహ్మానుల్లా గుర్బాజ్ (8), ఇబ్రహీం జద్రాన్ (1) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వెటరన్ మహ్మద్ నబీ (33) తో కలిసి అటల్ ఇన్నింగ్స్ ను నిర్మించాడు. వీరిద్దరూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొడుతూ, వేగంగా పరుగులు జత చేశారు. మూడో వికెట్ కు 51 పరుగులు జతయ్యాక నబీ ఔటయ్యాడు. నయిబ్ (5) విఫలమైనా, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 బంతుల్లో 53, 2 ఫోర్లు, 5 సిక్సర్లు) తో కలిసి అటల్ ఆఫ్గాన్ కు భారీ స్కోరు అందించాడు. స్లాగ్ ఓవర్లలో వీరిద్దరూ సిక్సర్లతో రెచ్చిపోవడంతో ఆఫ్గాన్ అనుకున్నదానికంటే భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్ ను చూసి బెంబేలెత్తిపోయిన హాంకాంగ్ చేతులెత్తేసింది. పేరుకు హాంకాంగ్ టీమ్ అయినప్పటికీ, మెజారిటీ ఇండియా, పాక్ సంతతి ప్లేయర్లే ఈ జట్టు తరపున ఆడుతున్నారు. అయితే ఆఫ్గాన్ కట్టుదిట్టమైన బౌలింగ్ కు వీరివద్ద సమాధానం లేకుండా పోయింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోతూ, మ్యాచ్ ను ఎప్పుడో ఆఫ్గాన్ కు అప్పగించింది.బాబర్ కాస్త పోరాటం చేయడంతో వంద పరుగుల మార్కు దగ్గరగా వెళ్లింది. ఈ ఫలితంతో ఆఫ్గాన్ కు ఈ టోర్నీలో తొలి విజయాన్ని సాధించింది. బౌలింగ్ లో ఒక వికెట్ తీసి, అర్ధ సెంచరీ చేసిన ఒమర్జాయ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.







## అహ్మదాబాద్‌లో ఫైనల్

### టీ20 ప్రపంచకప్ 2026 తేదీలు ఖరారు..!

### ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మ్యాచ్‌లు

భారత్, శ్రీలంక వేదికగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నీ జరగనున్నట్లు తెలుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే.. ఈ పొట్టి ప్రపంచకప్ జరగనుంది! ఈ మెగా ఈవెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. ఈ ఈవెంట్‌లోని మ్యాచ్‌లు శ్రీలంకతో పాటు.. భారత్‌లో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనున్నట్లు సమాచారం. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలోని కొలంబోలో మ్యాచ్ జరుగుతుంది. టీ20 ప్రపంచకప్ 2026లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి. అందులో ఇప్పటికే 15 టీమ్స్ ఖరారు అయ్యాయి. అవి భారత్, శ్రీలంక, అఫ్ఘానిస్థఆన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, యూఎస్ఏ, వెస్టిండీస్, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, నెదర్లాండ్స్, ఇటలీ. మిగిలిన ఐదు జట్లు ఆఫ్రికన్, ఆసియా, తూర్పు ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్స్ నుంచి అర్హత సాధించనున్నాయి. 20 జట్లను మొత్తంగా నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. అందులో భాగంగా ప్రతి గ్రూప్‌లో ఐదేసి జట్ల చొప్పున ఉంటాయి. లీగ్ స్టేజ్‌లో ప్రతీ జట్టు 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. లీగ్ దశ ముగిసే సరికి.. ప్రతి గ్రూపులో టాప్-2లో నిలిచే జట్లు సూపర్-8కు క్వాలిఫై అవుతాయి. సూపర్-8 రౌండ్‌లో టాప్-4 జట్లు సెమీఫైనల్‌కు చేరుకుంటాయి. ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ ప్రపంచకప్‌లో మొత్తంగా 55 మ్యాచ్‌లు జరగనున్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్.. ఫిబ్రవరి, మార్చి మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే జనవరి 11 నుంచి 31 వరకు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే, టీ20 సిరీస్‌లు జరుగుతాయి. ఐపీఎల్ విండో మార్చి 15 నుంచి 31 వరకు ఉంటుంది. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలో టీ20 ప్రపంచకప్ ప్రారంభించి.. ఐపీఎల్ ప్రారంభం కాకముందే టీ20 ప్రపంచకప్‌ను ముగించే అవకాశం ఉంది.

## భారత్‌కు గట్టి పోటీనిచ్చే జట్లే లేవు

### రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు



ఆసియా కప్ 2025 టోర్నీపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ టోర్నీతో ఉపయోగమే లేదని, భారత్‌కు గట్టి పోటీనిచ్చే జట్లే లేవన్నాడు. కనీసం సౌతాఫ్రికా, భారత్-ఏ జట్లను అయినా చేర్చి ఉంటే టోర్నీ రసవత్తరంగా సాగేదని అభిప్రాయపడ్డాడు. టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ 2025 టోర్నీ మంగళవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో అఫ్గాన్, హాంగ్ కాంగ్ తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్ పూర్తి ఏకపక్షంగా సాగింది. బుధవారం ఆతిథ్య యూఏఈతో భారత్ తలపడనుంది. ఈ క్రమంలోనే అశ్విన్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆసియా కప్ 2025లో అసలు సిసలు పోటీ ఎక్కడా? అని అశ్విన్ ప్రశ్నించాడు. రోజు రోజుకు ఈ టోర్నీ ప్రమాణాలు పడిపోతున్నాయంటూ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. టీ20 ప్రపంచకప్ 2026కు సన్నాహకంగా ఈ టోర్నీని ఉపయోగపడుతుందని అనుకోవడం సరికాదన్నాడు. 'ఆసియా కప్ టోర్నీని మరింత రసవత్తరంగా మార్చాలంటే చాలా మార్పులు చేయాలి. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా జట్టును చేర్చి ఆఫ్రో-అసియా కప్‌గా నిర్వహిస్తే బాగుండేది. కనీసం భారత్-ఏ జట్టును అయినా అదనంగా బరిలోకి దింపినా రసవత్తర పోరు ఉండేది. బంగ్లాదేశ్ గురించి ఎక్కువగా మాట్లాడలేం. ఆ జట్టులో పెద్దగా ఏమీ లేదు. ఇతర జట్ల సంగతి కూడా సరేసరి. ఇవన్నీ భారత్‌కు ఏ మాత్రం పోటీనివ్వగలవు..?చాలామంది అనుకున్నట్లుగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ కప్ కోసం సన్నద్ధమయ్యేందుకు ఈ టోర్నీ ఏ మాత్రం కీలకం కాదు. ఇందులో పెద్ద పోటీనే ఉండదు. అఫ్గానిస్థాన్ బౌలింగ్‌ను చూశాక నాకు ఇదే అభిప్రాయం కలిగింది. ఒకవేళ భారత్‌తో మ్యాచ్‌లో 170o పరుగుల లక్ష్యం ఎదురైతే అఫ్గాన్ ఛేదించగలదా? అసాధ్యం అనుకుంటున్నా. టీమిండియాను ఓడించాలంటే ఏ జట్టుకైనా ఆ రోజు బాగా కలిసిరావాలి. టీ20ల్లో చివరివరకూ థ్రిల్లింగ్‌గా జరుగుతాయి. కానీ, ఆసియా కప్‌లోనూ భారత్ మ్యాచ్‌లు ఏకపక్షమే.'అని అశ్విన్ పేర్కొన్నాడు.

## ఓ క్రికెటర్ నగ్న ఫోటో పంపించాడు


### అనయ సంచలన ఆరోపణలు



టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ బంగర్ కుమారుడు ఆర్యన్ అమ్మాయిగా మారిన విషయం తెలిసిందే. తన పేరును అనయగా మార్చుకున్నాడు . అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ నిర్వహిస్తున్న 'రైజ్ అండ్ ఫాల్' షోలో తను సంచలన విషయాన్ని వెల్లడించింది. తనకు ఓ క్రికెటర్ నగ్న ఫోటో పంపినట్లు తెలిపింది. నేను నవంబర్‌లో అబ్బాయి నుంచి అమ్మాయిగా మారి బహిరంగంగా బయటకు వచ్చాను. డిసెంబర్-జనవరి నాటికి నేను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించాను. నా మనసులో ఏముందో దాన్ని పోస్ట్ చేస్తున్నాను. ఒక క్రికెటర్ నాతో మాట్లాడటం ప్రారంభించాడు అని అనయ అన్నారు. అతను ఆ రకమైన ఫోటోను డైరెక్ట్‌గా పంపించాడు అని అనయ చెప్పింది. 'ఏ రకమైన ఫోటో? నగ్న ఫోటో?' అని ఆ షోలో పాల్గొన్న మరో వ్యక్తి అడిగాడు. దీనికి అనయ 'అర్థం చేసుకోండి' అని చెప్పింది. మరొక వ్యక్తి 'ఆ క్రికెటర్ అందరికీ తెలుసా?' అని అడిగినప్పుడు అనయ 'అందరికీ అతన్ని తెలుసు' అని చెప్పింది. ఇది విని అందరూ షాక్ అయ్యారు. అనయకు నగ్న ఫోటో పంపిన క్రికెటర్ ఎవరు అనేది ఇప్పుడు అందరినీ వేధించే ప్రశ్నగా మారింది.

## బీసీసీఐకి ఉత్తరాఖండ్ హైకోర్టు నోటీసులు

ఉత్తరాఖండ్ హైకోర్టు బీసీసీఐకి మంగళవారం నోటీసులిచ్చింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.12 కోట్లను క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్ దుర్వినియోగం చేసిందనే ఆరోపణలపై దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందించిన హైకోర్టు బీసీసీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆడిట్ రిపోర్ట్? ఆధారంగా ఆటగాళ్లకు అరటిపండ్ల కోసం రూ.35 లక్షలకు ఖర్చు చేశారని పిటిషనర్ ఆరోపించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆకౌంట్స్?పై దర్యాప్తు కోరుతూ డెహ్రాడూన్?కు చెందిన సంజయ్ రావత్ సహా మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషనర్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఆడిట్ రిపోర్ట్?ను హైలైట్ చేస్తూ, అందులో ఖర్చులు చూసి షాక్?కు గురైనట్లు పేర్కొన్నారు. కేవలం ప్లేయర్లకు అరటిపండ్లు అందించేందుకే రూ.35 లక్షలు ఖర్చైనట్లు ఆడిట్ రిపోర్ట్?లో ఉన్నట్లు తెలిపారు. అందుకే ఆ రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆడిట్ రిపోర్ట్?పై దర్యాప్తు చేపట్టాలని పిటిషన్?లో పేర్కొన్నారు. క్రికెట్ డెవలప్?మెంట్ కోసం కేటాయించిన ఆ నిధులను, కొందరు వ్యక్తిగత బెనిఫిట్ కోసం దుర్వినియోగం చేశారని అన్నారు. ఆహార ఖర్చుల ముసుగులో అసోసియేషన్ కోట్లు స్వాహా చేసిందని, రాష్ట్ర ఆటగాళ్లకు తగిన సౌకర్యాలు ఎప్పుడూ కల్పించలేదని పిటిషనర్లు ఆరోపించారు. కాగా, సింగిల్ బెంచ్ జస్టిస్ మనోజ్ తివారి ఈ పిటిషన్లపై వాదనలు విన్నారు. ఇక ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. రాష్ట్ర క్రికెట్ బోర్డు నిర్వహించే టోర్నమెంట్?లకు కూడా బోర్డు భారీగా ఖర్చు చేసిందని ఆరోపించారు. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా, రూ.6.4 కోట్లు ఈవెంట్ మేనేజ్?మెంట్ ఫీజులు, రూ.26.3 కోట్లు టోర్నమెంట్ల నిర్వహణ, ట్రైయల్ మ్యాచ్?లు ఇతరత్రా అవసరాలకు ఖర్చు అయ్యింది. అయితే గతేడాది ఈ ఖర్చు రూ. 22.30 కోట్లే ఉంది. కాగా, ఇదే నెల 5న బోర్డుకు సంబంధించి మరో పిటిషన్? హైకోర్టుకు ముందుకు వచ్చింది. 2025 సీజన్?కు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రీమియర్ లీగ్?లో టెండర్ల వ్యవహారంపైనా కోర్టులో వాదనలు జరిగాయి. టెండర్ల ప్రక్రియ సరైన విధానంలో జరగడం లేదని, కావాలని ఒకే కంపెనీకి టెండర్లు దక్కేలా చేస్తున్నారని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై స్పందించిన హైకోర్టు దీనిపై తమ సమాధానం తెలపాలని జస్టిస్ నరేందర్, జస్టిస్ సుభాష్ బెంచ్ బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్? బోర్డు అధికారులకు నోటీసులు పంపించింది. అలాగే 2019లోనే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఉత్తరాఖండ్?కు బీసీసీఐ గుర్తింపు లభించిందని, అప్పట్నుంచి రాష్ట్ర బోర్డుకు జాతీయ క్రికెట్ అసోసియేషన్? నుంచి రూ.22 కోట్లకు పైగా నిధులు వచ్చాయని ఉపాధ్యక్షుడు సురేంద్ర బండారి పిటిషన్?లో పేర్కొన్నారు. అయితే ఆ నిధులను కొందరు అధికారులు తమ స్వార్థం కోసం పక్కదారి పట్టించారని ఆరోపించారు. అంతేకాకుండా అధికారులు అసోసియేషన్?లో ఎలాంటి అభివృద్ధి చేయరని, ప్లేయర్లకు సరైన సౌకర్యాలు కల్పించరని అన్నారు. అందుకు బదులుగా ప్లేయర్లకు కేవలం నీళ్లు, అరటిపండ్లనే ఇస్తారని తెలిపారు.








# వివాదంలో నయనతార డాక్యుమెంటరీ

## చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు



లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.

# మిరాయ్‌లో ట్రైన్ సీక్వెన్స్ ఓ పెద్ద అనుభూతి

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిరాయ్' రితికానాయక్ కథానాయిక. మంచు మనోజ్ ముఖ్యభూమిక పోషించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబందం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. తాజాగా ఇందులోని ట్రైన్ సీక్వెన్స్‌ను వివరిస్తూ ఓ బీటీఎస్ వీడియో విడుదల చేసింది. ఈ సీక్వెన్స్ సినిమాలో పెద్ద ఛాలెంజ్ అని.. కథను మలుపుతిప్పే సన్నివేశం అని టీమ్ పేర్కొంది. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని చిత్రబృందం తెలిపింది. ఇదిలావుంటే తన చిన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించినా.. మరోసారి ఆయనతో సినిమా చేయాలనుందని నటుడు తేజ సజ్జా తెలిపారు. అవకాశం వస్తే చిరుతో మల్టీస్టారర్ మూవీ చేస్తానన్నారు. తేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం 'మిరాయ్' చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తేజ సమాధానమిచ్చారు.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి



నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మ-రోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీ-లు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ - లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.

# కిష్కిందపురి నచ్చకుంటే చిత్రసీమ వదిలేస్తా

## హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గట్టి నమ్మకం



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా వస్తున్న చిత్రం కిష్కింధపురి. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్ స్కీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్ లో వస్తున్న ఈ సినిమా -ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. భైరవం తర్వాత వస్తున్న ఈ సినిమాపై బెల్లం కొండ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ నెల 12న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. కాగా ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బెల్లం కొండా మాట్లాడుతూ ' సినిమా అంటే రెండున్నర గంటలు ఆడియెన్స్ ని ఎంటర్టైన్ చేయడం. థియేటర్ లో కూర్చున్నపుడు ప్రేక్షకుడు బోర్ ఫీల్ అయి మొబైల్ చూడకుంటే ఆ సినిమా హిట్. నేను కాన్ఫిడెంట్ గా చెప్తున్న కిష్కిందపురి సినిమా స్టార్ట్ అయిన పది నిమిషాల తర్వాత ఆడియెన్స్ ఫోన్ చూడరు. ఒకవేళ అలా ఎవరైనా చూస్తే నేను అసలు ఇంకా సినిమాలు చేయను ఇండస్ట్రీ వదిలి వెళ్తాను. ఈ సినిమా అంత బాగుంటు-ంది. ఇది నేను ఛాలెంజ్ చేసి చెప్తున్నా. ఈ సినిమా కథపై నమ్మకంతో చెప్తున్న. కథ పరంగా, సౌండింగ్ పరంగా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఆ నమ్మకంతో చెప్తున్న కిష్కింధపురి మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది' అని అన్నారు. బెల్లం కొండా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి బెల్లం స్టార్ మాటలు ఎంతవరకు నిజమవుతాయో రెండు రోజుల్లో తెలుస్తుంది.

# సూపర్ ఫీమేల్ హీరోగా కళ్యాణి ప్రియదర్శి ప్రశంసలు

'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమ-ర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు-వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉ ందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగిందని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు. డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# హైదరాబాద్ నగరంలో రోడ్ల నిర్వహణ, రోడ్డు భద్రతా చర్యలు అభినందనీయం

### - జిహెచ్ఎంసీకి కేంద్ర రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ ప్రశంస



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, 2025:** హైదరాబాద్ నగరంలో రోడ్ల నిర్వహణ, రోడ్డు భద్రతా చర్యలు అభినందనీయమని జిహెచ్ఎంసీని సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి కేంద్ర భద్రతా కమిటీ చైర్మన్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ప్రశంసించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా చర్యల అమలులో కార్పొరేషన్ చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం నగరంలోని బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్‌లో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ ( చైర్మన్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ డా. జితేందర్, పురపాలక కార్యదర్శి ఇలంబరితి, జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, హెచ్ఎండిఏ, రవాణా శాఖ, ఆర్అండ్‌బీ, ట్రాఫిక్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. "ఇతరుల ప్రాణాలను మనం కాపాడితే, భగవంతుడు మన ప్రాణాలను కాపాడతాడు" అనే భగవద్గీత లోని ఓ వాక్యాన్ని సమావేశంలో చైర్మన్ ప్రస్తావించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల్లో ఎవ్వరూ చనిపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో పలు శాఖలు రోడ్డు భద్రతా చర్యలపై తమ శాఖ తీసుకున్న చర్యలను వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా చేపట్టిన రోడ్డు భద్రతా కార్యక్రమాలను జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చైర్మన్ కు వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు, ప్రయాణికులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు నగరంలో 1,687.76 కి.మీ రోడ్లపై లేన్ మార్కింగ్, 3,949 జీబ్రా క్రాసింగ్స్, 3,453 ప్రదేశాల్లో అడ్డ బార్ గుర్తులు, 3,335 సైన్‌బోర్డులు ఏర్పాటు చేశామనీ కమిషనర్ తెలిపారు. ప్రధాన రోడ్లలో ప్రతి సంవత్సరానికి ఒకసారి లేని మార్కింగ్ చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. నగరంలో 212.71 కి.మీ మేర కొత్తగా ఫుట్‌పాత్‌లు వేయడం, మరమ్మత్తులు చేపట్టామన్నారు. 23 ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణం చేపట్టి ఇప్పటికే 15 పూర్తి చేశామన్నారు. 50 కూడళ్ల అభివృద్ధి పనులు ఇప్పటి వరకూ పూర్తి చేశామన్నారు. నగరవ్యాప్తంగా 92 బ్లాక్ స్పాట్లను గుర్తించి ఇప్పటికే 75 బ్లాక్ స్పాట్ లలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టమన్నారు. రోడ్డు భద్రతా డ్రైవ్ లో భాగంగా జూలై 2025 నుంచి ఇప్పటివరకు 1,442 గుంతలు పూడ్చివేసి, 574 క్యాచ్‌పిట్ మరమ్మతులు, 328 క్యాచ్‌పిట్ కవర్లు మార్చడం, 12 సెంట్రల్ మీడియన్ పనులు పూర్తిచేశామన్నారు. గత, ప్రస్తుతం ఆర్థిక సంవత్సరాల్లో రోడ్డు నెట్వర్క్ బలోపేతం పై దృష్టి పెట్టామని కమిషనర్ చెప్పారు అబిడ్స్, ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, టోలిచౌకి ఫ్లైఓవర్, సనత్‌నగర్, మాధాపూర్, సికింద్రాబాద్, సైదాబాద్ ప్రాంతాల్లో తారు , సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని కమిషనర్ ఆర్ వి కర్ణన్ చైర్మన్ కు నివేదించారు. కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం చైర్మన్, జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే, జిహెచ్ఎంసీ రోడ్డు భద్రతా చర్యలను అభినందిస్తూ, ప్రమాదాల నివారణలో అన్ని శాఖలూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

## రాష్ట్రంలో రోడ్డు భద్రతచట్టాల అమలు తీరును సమీక్ష

- కేంద్ర రోడ్డు సేఫ్టీ కమిటీ చైర్మెన్ సుప్రీం కోర్టు
- రిటైర్డ్ న్యాయ మూర్తి అభయ్ మహిహార్ స ప్రే.




**హైదరాబాద్ సెప్టెంబర్ 10(సమయం న్యూస్) :** సుప్రీంకోర్టు రోడ్ సేఫ్టీ కమిటీ చైర్మన్, గౌరవనీయులైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి (రిటైర్డ్) శ్రీ అభయ్ మనోహర్ సప్రే, ఈరోజు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో తెలంగాణ సీనియర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలను పరిష్కరించడానికి, రోడ్డు భద్రతా చట్టాల అమలును పర్యవేక్షించడానికి, రాష్ట్ర విధానాలను సమీక్షించడానికి మరియు ఇంజనీరింగ్, అమలు మరియు అత్యవసర ప్రతిస్పందనలో ఉత్తమ పద్ధతులను అవలంబించడానికి ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. తన ప్రసంగంలో, జస్టిస్ సప్రే కమిటీ ఏర్పాటును గుర్తుచేసుకున్నారు, ప్రమాదాల యొక్క తీవ్రమైన సామాజిక మరియు ఆర్థిక ప్రభావం కారణంగా సుప్రీంకోర్టు జోక్యాన్ని గుర్తించారు. జాతీయ గణాంకాలను ఉటంకిస్తూ – రోజుకు 500 మరణాలు మరియు ప్రతి గంటకు 25 మరణాలు – ఆయన "ప్రమాదాలు నివారించదగినవి మరియు నివారించద గినవిబీ అవి దేవుని చిత్తం కాదు" అని నొక్కి చెప్పారు మరియు మరణాలను తగ్గించడంలో ఉమ్మడి బాధ్యతను కోరారు. రాష్ట్రం ప్రారంభించిన చర్యలను ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణరావు చైర్మన్‌కు వివరించారు. హోం కార్యదర్శి శ్రీ రవి గుప్తా రోడ్డు భద్రతకు తెలంగాణ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ట్రాఫిక్ అమలులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా అనలిటిక్స్ వాడకాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర హైలైట్ చేశారు. రవాణా కమిషనర్ శ్రీ సురేంద్ర మోహన్ వాహనాల రిజిస్ట్రేషన్లు, ప్రమాదాలు, మరణాలు మరియు గాయాలపై సంవత్సరాల వారీ డేటాను ప్రతం చేశారు. చిన్నప్పటి నుండే అవగాహన పెంపొంది ంచడానికి రోడ్డు భద్రతా మాడ్యూళ్లను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చుతున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ (విద్య) శ్రీమతి యోగితా రాణా తెలియజేశారు. ఔటర్ రింగ్ రోడ్డుపై భద్రతా నిర్వహణ చొరవలను HMDA కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ వివరించగా, GHMC కమిషనర్ శ్రీ R.V. కర్ణన్ బ్లాక్‌స్పాట్ తొలగింపు, గుంతలను పూడ్చడం, లేన్ మార్కింగ్ మరియు సైనేజ్ ఇన్‌స్టాలేషన్ కోసం ఇంజనీరింగ్ జోక్యాలను వివరించారు. 2025 జనవరిలో పాటించిన రోడ్డు భద్రతా మాసం గురించి చైర్మన్‌కు వివరించారు, జిల్లాల అంతటా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా, గౌరవనీయులైన గవర్నర్, గౌరవనీయులైన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రవాణా మంత్రి మరియు ఇతర మంత్రుల చురుకైన భాగస్వామ్యంతో నిర్వహించారు. వాకథాన్‌లు, బైక్ ర్యాలీలు, రోడ్డు భద్రతా క్లబ్‌లు, ట్రాఫిక్ శిక్షణ పార్కులు, రంగోలి మరియు క్విజ్ పోటీలు, ప్రతిజ్ఞలు మరియు వ్యాస రచన పోటీలు వంటి కార్యకలాపాలలో విద్యార్థులు, NGOలు మరియు ప్రజల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ రోడ్డు ప్రమాదాల్లో 8వ స్థానంలో, మరణాల్లో జాతీయ స్థాయిలో 10వ స్థానంలో ఉందని అధికారులు తెలియజేశారు. హెల్మెట్లు, సీట్ బెల్టులు ధరించకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వాడకం, అతివేగం వంటి కారణాలతో అవగాహన కార్యక్రమాలు, సెన్సిటైజేషన్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని చైర్మన్ కోరారు. నివారించదగిన ప్రమాదాల్లో యువ విద్యార్థులు, కుటుంబ సభ్యులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణ తీసుకున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన చైర్మన్, ఉత్తమ పద్ధతులను నమోదు చేసి, ఇతర రాష్ట్రాలతో పంచుకునేలా స్వయంగా సందర్శించి, అమలును సమీక్షించాలని కోరికను వ్యక్తం చేశారు. వివిధ అభివృద్ధి పారామితులలో రాష్ట్రం సాధించిన విజయాలను అభినందిస్తూ, రోడ్డు భద్రతలో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. రహదారి భద్రత అనేది ప్రభుత్వం, సమాజం రెండింటి సమిష్టి బాధ్యత అని ఆయన పునరుద్ఘాటించారు. పౌరుల ప్రాణాలను కాపాడటంలో సుప్రీంకోర్టు నిరంతర నిబద్ధతను నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో రవాణా, రోడ్లు % భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్, ఎంఏ%యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ ఇలంబర్తి, టిజిఎస్ఆర్టిసి ఎండి శ్రీ వి.సి. సజ్జనార్, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ డాక్టర్ సంగీత, రైల్వేలు % రోడ్డు భద్రత ఐజి శ్రీ రమేష్ నాయుడు, ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ శ్రీ జోయెల్ డేవిస్, రోడ్లు % భవనాల ఇంజనీర్లు-ఇన్-చీఫ్ మరియు చీఫ్ ఇంజనీర్లు, పంచాయతీ రాజ్ మరియు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఆస్ట్రానమీ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఖగోళ పరిజ్ఞానం అందుతుంది.

### వరదల వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం తప్పక చెల్లిస్తాం.మంత్రి జూపల్లి



**సోన్ సెప్టెంబర్ 10( సమయం న్యూస్).:** సోన్ మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆస్ట్రానమీ ల్యాబ్ ను రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం సాయంత్రం సందర్శించారు. ల్యాబ్‌లో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కలిగించేలా ఏర్పాటు చేసిన పరికరాలు, నమూనాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశ్నలతో పరీక్షిస్తూ, వారు చూపిన పరిజ్ఞానాన్ని అభినందించారు. ఇలాంటి ల్యాబ్‌లు జిల్లాలో విద్యార్థుల శాస్త్రీయ దృష్టి విస్తరించడానికి తోడ్పడతాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఖగోళ శాస్త్రం వైపు ఆకర్షితులవుతారని మంత్రి అన్నారు. అనంతరం గ్రామ శివారులోని వరి, పత్తి పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుం దని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ లో I.C.C ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తిని పోలీసుల అదుపులోకి

**బోధన్, సెప్టెంబర్ 10, సమయం న్యూస్.:** బోధన్ పట్నంలోని అనీస నగర్ ప్రాంతంలో ఐసీసీ ఉగ్రవాదుల సభ్యులతో సంబంధం కలిగిన వ్యక్తిని కేంద్ర నిఘా సంస్థల పక్క సమాచారంతో ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక పోలీసు బంధం ఈరోజు తెల్లవారుజామున నుంచి అనిస నగర్ ప్రాంతంలో గాలింపు జరిపి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని బోధన్ కోర్టులో హాజరపరిచి . తర్వాత అతన్ని విచారణ చేస్తున్నారు. ఆ వ్యక్తి దగ్గర ఉగ్రవాద సంస్థలకు చెందిన మెటీరియల్ మరియు హెయిర్ పిస్టల్ స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని విచారణ నిమిత్తం బోధన్ నుంచి ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక ప్రత్యేక ప్రత్యేక పోలీస్ బృందం తీసుకువెళ్లారు.

## నిజామాబాద్ ఐటీ టవర్ టాస్క్ లో కోచింగ్




జిల్లా కేంద్రంలోని టాస్క్ ఆఫీసులో ప్రముఖ టెక్నికల్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నారు Java, Python, వెబ్ డెవలప్మెంట్, డేటా బేస్, Sudoకోడ్, C,C++,HTML,CSS,Java Script తో ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ ఇస్తారు ఆసక్తిగల అభ్యర్థులు నిజామాబాద్ ఐటి టవర్ ground Floor లోని టాస్క్ ఆఫీసులో సెప్టెంబర్ 15, 16 తేదీలలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరూ

## భీమా చెక్కు అందజేత



**కొడంగల్,సెప్టెంబర్,10-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన రైతు పకీరప్ప ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన అన్నారం తపాల కార్యాలయంలో రూ.555 చెల్లించి బీమా తీసుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో రైతు పకీరప్ప మృతి చెందడంతో బీమా డబ్బులు రూ.10 లక్షల చెక్కును బుధవారం పకీరప్ప కుమారుడు అనిల్ కుమార్ కు అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో సజ్జన్ కుమార్, నరేశ్, కృష్ణ, రమేశ్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనో ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### - తహసిల్దార్ దీపక్ శ్యామ్సన్





**కొడంగల్,సెప్టెంబర్,10,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్ బుధవారం సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డిటి అనిత,ఆర్ఐ రాఘవేందర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.